## సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి



జీఎంకు వినతి పత్రం ఇస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 12: ఆర్జీ–2 ఓసీపీ–3 కార్మికులకు హెచ్ఎంఎం మజ్దూర్ పరీక్షలో అర్హత తేదీని సడలించాని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ కోరారు. ఈమేరకు ఆర్జీ–2 జీఎం వెంకటయ్యకు శనివారం వినతి పత్రం అందజేశారు. పోతన కాలనీలో నెల రోజులుగా పర్మినెంట్ ఎలక్ట్రీషియన్‌ను నియమించకపోవడంతో 1190 పోతన కాలనీ కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రి షిఫ్ట్ కార్మికులు డ్యూటీ చేసి వచ్చిన తర్వాత నిద్రలేని పరిస్థితులు ఉన్నాయనీ, తర్వాత డ్యూటీలో కార్మికుడి నిద్రమత్తులో రక్షణకు విఘాతం కలిగే అవకాశం ఉందన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు కూడా ఇంట్లోనే ఉండడంతో తీవ్ర ఉక్కపోతతో ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే పోతన కాలనీ సబ్ స్టేషన్‌కు పూర్తి స్థాయిలో ఎలక్ట్రీషియన్‌ను నియమించాలని కోరారు. ఓసీపీ–3 యాక్టింగ్ ప్రమోషన్‌లో భాగంగా హెచ్ఎంఎం 60 మంది మజ్దూర్‌లను మంజూరు చేశారనీ, దానిలో భాగంగా గత ఏడాది ఆగస్టు వరకు మూడేళ్ల సర్వీసుపై అర్హతగా నిర్ణయించారని పేర్కొన్నారు. ఆ సమయం వరకు 30 మంది కార్మికులు మాత్రమే అర్హత సాధిస్తున్నారనీ, అర్హత సమయాన్ని మరింత పొడిగించాచి మొత్తం 62 పోస్టులకు కార్మికులు అర్హులై అన్ని ఖాళీలు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అబ్బు శ్రీనివాసరెడ్డి, మామిడి తిరుపతి, ముసుకుల అనిల్‌రెడ్డి, మల్లేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కమలాకర్, బండి చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ కళాశాలలో మహనీయుల జయంతి ఉత్సవాలు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 12: గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం మహనీయుల జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రమాకాంత్, శాతవాహన యూనివర్సిటీ పరీక్ష నియంత్రణ అధికారి డాక్టర్ సురేశ్‌కుమార్ బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను వివరించారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఇక్కడ అధ్యాపకులు అజయ్‌కుమార్, యాదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసాద్, ఎండీపీ, ఎంకాం విభాగంకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చేయాలి

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్12: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేసే దాకా ముస్లింలు ఉద్యమించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మెంబర్ ముఫ్తీ సాధిక్ మొహియొద్దీన్ ఫహీమీ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి ఎంబీ గార్డెన్, డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. దేశంలోని ముస్లింలపై ఏకపక్షంగా వ్యవహిస్తున్నదని ఆరోపించారు. నియంతృత్వ ధోరణితో అణచివేయాలని చూస్తున్నదని మండిపడ్డారు. వక్ఫ్ బిల్లుపై కనీసం ముస్లిం పెద్దల సూచనలుగానీ, వివరణగానీ తీసుకోలేదన్నారు. ఏకపక్షంగా వక్ఫ్ బిల్లు తీసుకువచ్చి పార్లమెంట్, రాజ్యసభ, రాష్ట్రపతితో ఆమోదం చేయించారని విమర్శించారు. ఈ బిల్లు రద్దు చేసేదాకా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఇక్కడ ముఫ్తీ మజమర్ ఖాస్మీ స్మాన్, ముస్లిం మేధావులు, మత పెద్దలు, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, మోహిద్, సజ్జాద్, తబ్రెజ్ ఖాన్, జీన్‌షా, సయ్యద్ మస్రత్, ఉమైర్, ఇమ్రాన్, వేలాది మంది ముస్లింలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

## టీబీజీకేఎస్‌తోనే కార్మికులకు మనుగడ

- యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 12: టీబీజీకేఎస్‌తోనే సింగరేణి కార్మికుల మనుగడ సాధ్యమైందని యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. యూనియన్ ఆర్జీ–2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి రాజిరెడ్డి హాజరై మాట్లాడారు. జాతీయ సంఘాలు పోగొట్టిన అనేక హక్కులను గత పదేళ్లలో తిరిగి సాధించుకున్న ఘనత టీబీజీకేఎస్‌కే దక్కుతుందన్నారు. నాడు జాతీయ సంఘాలు వారసత్వ ఉద్యోగాలను యాజమాన్యానికి తాకట్టు పెడితే గుర్తింపు సంఘంగా గెలిచిన టీబీజీకేఎస్ తిరిగి వాటిని పునరుద్ధరించిందని గుర్తు చేశారు. సింగరేణిలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు, ఉచితంగా కార్పొరేట్ వైద్యం, మ్యాచింగ్ గ్రాంట్ పెంపు, ఉచిత ఏసీ కనెక్షన్, లా భాల వాటా పెంపు, తెలంగాణ ఇంక్రిమెంట్ ఇలా 80కి పైగా హక్కులతో పాటు కోలిండియా కంటే అదనంగా 16 హక్కులు సాధించుకున్నామని చెప్పారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చొరవతో అప్పటి సీఎం కేసీఆర్‌ను ఒప్పించామని గుర్తు చేశారు. ఇప్పుడు గెలిచిన నాయకులు తిరిగి కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి వారి స్వార్థం కోసం పని చేస్తున్నారని విమర్శించారు. తిరిగి కార్మికులను, సంస్థను ప్రమాదం అంచునకు తీసుకవెళ్తారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, ఐ సత్యం, అబ్బు శ్రీనివాస్‌రెడ్డి, మామిడి తిరుపతి, ముసుకుల అనిల్ రెడ్డి, సురేందర్, కూర తిరుపతి, రవితేజ, హరిప్రసాద్, వెంకటేష్, దాసరి శ్రీను, రత్నాకర్ రెడ్డి, అశోక్, రమేష్, లింగారెడ్డి, శశాంక్, శ్రీనివాసరెడ్డి, సంపత్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చౌడ శ్రీనివాస్, మహేందర్, అవినాష్, శ్రీధర్,కమలాకర్, సదయ్య, రాజారాం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ చిన్న జయంతి వేడుకలు

మంథని/మంథని రూరల్, ఏప్రిల్ 12: హనుమాన్ జయంతి వేడుకలను మంథని పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 13 హనుమాన్ దేవాలయాలు, ఆయా గ్రామాల్లోని హనుమాన్ ఆయాలు పూజారులు, భక్తులు సర్వాంగం సుందరంగా సిద్ధం చేశారు. ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, అభిషేకాలు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పలు ఆలయాల్లో ప్రత్యేక భజనా కార్యక్రమాలు నిర్వహించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

## అంబేద్కర్ జయంతి ఏర్పాట్ల పరిశీలన

రామగిరి, ఏప్రిల్ 12: ఈనెల 14న ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం ఆర్జీ–3 ఇన్‌చార్జి ఎస్ వోటూ జీఎం సత్యనారాయణ పరిశీలించారు. స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్, అంబేద్కర్ విగ్రహం వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ సివిల్ డీజీఎం రాజేంద్రకుమార్, పీఎం సుదర్శనం, అధికారులు గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, రాజేంద్రప్రసాద్, సూపర్‌వైజర్ సంపత్ తదితరులు ఉన్నారు.

## 19న ఓదెలలో కోర్టు ప్రారంభం

ఓదెల, ఏప్రిల్12: ఓదెల మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టును ఈనెల 19న ప్రారంభించనున్నారు. కోర్టును ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా సెషన్స్ జడ్జిని కోరారు. ఎట్టకేలకు ఓదెలలో కోర్టు ప్రారంభం కానుండడంతో ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

మంథని, ఏప్రిల్12: మంథని శివారులోని పోచమ్మ గుడి సమీపంలోని పేకాట స్థావరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. పేకాడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌రమేష్ తెలిపారు.

## పరామర్శ

ఎలిగేడు, ఏప్రిల్ 12 : సుల్తానపూర్ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు ,కమ్యూనిస్టు నాయకుడు తానిపర్తి కాంతారావు వారం క్రితం మృతి చెందాడు. సీపీఐ జాతీయ కమిటీ సభ్యు డు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి కాంతారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.. బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలి పారు. ఇక్కడ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నాయకులు సునీల్, మేకల దాసు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## విజయవంతం చేయాలి

పెద్దపల్లి, ఏప్రిల్ 12: ఈ నెల 14న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో కోరారు. 14న ఉదయం 10: 30 గంటలకు బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

జూలపల్లి, ఏప్రిల్ 12 : జూలపల్లిలో మృతుల కుటుంబాలను శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల ముమ్మాడి సరోజన, లస్కర్ అజ్గర్‌పాషా వేర్వేరు కారణాలతో మృతి చెందారు. ఈ క్రమంలో బాధితులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, నాయకులు నాడెం మల్లారెడ్డి, అంకూస్, పొలగాని సతీశ్, మేర శ్రీనివాస్, గంగిపెల్లి శ్రీనివాస్, మల్లెత్తుల కన్కయ్య తదితరులు ఉన్నారు.

## సీఐటీయూ విరాళాల సేకరణ

గోదావరిఖని, ఏప్రిల్ 12: సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ చేపడుతున్న సామాజిక ఉద్యమకారుల విరాళాల సేకరణ శనివారం జీడీకే 2ఇంక్లైన్, ఓసీపీ 5, ఎస్అండ్‌పీసీలో కొనసాగింది. సామాజిక ఉద్యమ నిధికి నాయకులు ఉద్యోగుల నుంచి విరాళాలు సేకరించారు. ఇక్కడ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, బీ మధు, మేదరి సారయ్య, నాయకులు వంగల రామన్న, శ్రీనివాసరావు, అన్నబోయిన శంకర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రవీందర్, గోవర్ధన్ రావు, మేదరి కుమార్, సాయిప్రకాశ్, తదితరులు ఉన్నారు.

## క్రీడాకారిణికి ఆర్థికసాయం

జూలపల్లి, ఏప్రిల్ 12 : జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–19 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి బైకని శరణ్యకు మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం యాదవ్ శనివారం రూ. 5 వేలు అందించారు. ఈ సందర్భంగా నరసింహంకు జాతీయ క్రీడాకారులు, యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు కొమ్మ ఐలయ్య, నాయకులు కొమ్మ పోశాలు, మెండె రాజయ్య, మల్లెత్తుల కనకయ్య, మారం వెంకటరమణ, మల్లెత్తుల నర్సయ్య, పొలగాని సతీశ్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

మంథని, ఏప్రిల్ 12: డయల్ యువర్ డీఎం కార్యాయంలో ప్రయాణికుల నుంచి తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డీఎం శ్రవణ్‌కుమార్ వెల్లడించారు. స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్ర శనివారం నిర్వహించారు. మంథని జమ్మికుంట వయా ఓడేడు సర్వీసు పునః ప్రారంభించాలని, కరీంనగర్ నుండి మంథనికి రాత్రి 10.30 తర్వాత పల్లె వెలుగు బస్సు ఉండేలా చూడాలని, దిల్‌షుక్ నగర్ నుంచి రాత్రి బయలుదేరే బస్సు కొత్తది పెట్టాలని, పెద్దపల్లికి ఉదయం 9 గంటల తరువాత మంథనికి ట్రైన్ టైమింగ్స్ బస్సు పెట్టాలని, మంథని నుంచి వేములవాడకు వయా పెద్దపల్లి, జూలపల్లి, చొప్పదండి నుంచి నడపాలని ప్రయాణికులు ఫోన్ ద్వారా వివరించారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
HOUSE FOR SALE



★కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం–1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337576

VEHICLE FOR SALE
★Vehicle for Sale: MARUTI ALTO VXI BS VI, Petrol Vehicle Modal: **2022** NO: **TS02FH8553** Contact: Indusind Bank Cell: **9542582921**
NTK-00000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189



# నాడు కళ కళ.. నేడు వెలవెల

▲ నంది మేడారంలోని పార్కులో ఎండిపోయిన మొక్కలు

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెగా పార్క్ నిర్మాణం
- మొక్కలతో కళ కళ లాడిన పార్కు
- నేడు నిర్వహణను పట్టించుకోని ప్రత్యేకాధికారులు
- మొక్కలు ఎండిపోయి కళావిహీనం
- తుప్పు పట్టిపోతున్న ఆటల సామగ్రి

ధర్మారం, ఏప్రిల్ 12: బీఆర్ఎస్ ప్రభుత్వం ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో మెగా ఉద్యానవన పార్కును అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఉన్న సమయంలో ఈ పార్కు ఎంతో కళకళలాడింది. అనంతరం జీపీ పాలకవర్గం ముగియడంతో ఈ పార్కు నిర్వహణ గురించి పట్టించుకునే నాథుడే లేడు. దీంతో పార్కులో మొక్కలు ఎండిపోతుండగా, ఆట వస్తువులు తుప్పు పట్టిపోతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామంలోని పెద్ద చెరువును విస్తరించి, రూ.75 కోట్ల నిధులతో కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుబంధంగా 2018లో రిజర్వాయర్ నిర్మించారు. ఈ పాత చెరువు శిఖం భూమి ఖాళీగా ఉండడంతో అన్యాక్రాంతం కాకుండా ఈ ప్రదేశాన్ని మెగా ఉద్యానవనంగా అభివృద్ధి చేయాలని అప్పటి రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సంకల్పించారు. దీంతో చెరువు కట్ట కింద ఉన్న భూమిని 2019, 2020లో చదును చేయించారు. మండల పరిషత్, గ్రామ పంచాయతీ, ఉపాధి హామీ పథకం భాగస్వామ్యంతో ఈ పార్కు నిర్మాణం కోసం అభివృద్ధి చేశారు. సుమారు 5 ఎకరాలకు పైగా స్థలంలో మాజీ మంత్రి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటాలని నిర్ణయించారు. 2021 సంవత్సరంలో పార్కు ప్రవేశంలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4.90 లక్షల నిధులు ఖర్చు చేసి సుమారు 4 వేల మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సుమారు రూ.12 లక్షల నిధులను ఖర్చుచేసి బావికి మోటరు ఏర్పాటు చేయడంతోపాటు దానికి అనుబంధంగా పైప్‌లైన్, పార్క్ చుట్టూ కంచె నిర్మాణం చేయించారు. వాకింగ్ ట్రాక్ ని ఏర్పాటు చేశారు. ఈ పార్కులో ఉదయం, సాయంత్రం వాడుకోవడానికి ఆట సామగ్రిని ఏర్పాటు చేయించారు. దీంతో పార్కు ఆహ్లాదకరంగా తయారైంది. ఈ పార్క్ వల్ల గ్రామానికే కొత్త కళ వచ్చింది. అనంతరం ఈ పార్కును మాజీ మంత్రి ఈశ్వర్ అట్టహాసంగా ప్రారంభించి గ్రామానికి అంకితం చేశారు. దీంతో నంది రిజర్వాయర్ ను సందర్శించే పర్యాటకుల సేద తీరడానికి, ఫొటోలు తీసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడింది. స్థానికులు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడానికి ఎంతో సౌకర్యంగా ఏర్పడింది. పార్కు ప్రారంభం అయిన తర్వాత గ్రామ పంచాయతీ పాలకవర్గం ఉన్న కాలంలో మొక్కలకు నీరు పోసి సంరక్షించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూడా మొక్కల్ని కాపాడారు. దీంతో ఈ పార్క్ సందర్శకులతో కళకళలాడింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం గడువు ముగియడంతో పార్కు నిర్వహణను పట్టించుకోవడంలేదనే విమర్శలున్నాయి. నీరు తరచుగా పోయక పోవడంతో మొక్కలు ఎండి పోవడంతో కళావిహీనంగా త యారైంది. పార్కు సరిహద్దులో కేవలం కొన్ని చెట్లు మాత్రమే కనిపిస్తున్నాయి. ఎన్నో లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన ఉద్యానవనం నిర్వహణ గురించి గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పార్కులోని ఆట సామగ్రి తుప్పు పట్టిపోయి ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా పార్కులో ఎండి పోయిన మొక్కల స్థానం లో కొత్త మొక్కలను నాటించి పార్కుకు పూర్వవైభవం తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.



తుప్పు పట్టిపోతున్న ఆట సామగ్రి





నీరు పోయకపోవడంతో ఎదగని మొక్క

## బాధిత కుటుంబాలకు పరిహారం అందించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి

కమాన్ పూర్, ఏప్రిల్ 12 :జిల్లాలో ఇసుక లారీలు ఢీకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గావ్ ఛలో.. బస్తీ చలో.. కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి పర్యటించారు. మొదటిసారిగా పార్టీ జిల్లా అధ్యక్షుడు రావడంతో కొయ్యడ సతీశ్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, జంగేపల్లి అజయ్ తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పెద్దపల్లి జిల్లాలో ఇసుక, నల్ల మట్టిని అక్రమంగా తరలిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆరోపించారు. మంత్రి శ్రీధర్ బాబు మంథనికి ఐటీ తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మట్ట శంకర్, దండే లక్ష్మీనారాయణ, మచ్చగిరి రాము, మట్ట శంకర్, జంగేపల్లి అజయ్, వడ్లకొండ తిరుపతి, మల్లారపు ఆరుణ్ కుమార్ భూంపెల్లి మొండయ్య, బర్ల రమేష్, బర్ల సదయ్య, సాగంటి లక్షణ స్వామి, కొమ్ము శ్రీనివాస్, అగ్గి శ్రవణ్, పిల్లి చంద్రయ్య, దండే రమేష్,పడాల కనకయ్య, అరికటి ఓంకార్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన జయంతి వేడుకలు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 12: మండలంలోని హన్మంతునిపేట, భోజన్నపేట, రాఘువాపూర్, నిట్టూరు, గుర్రాంపల్లి, రంగాపూర్ గ్రామాల్లోని ఆలయాలతో పాటు వివిద గ్రామాల్లో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని హనుమాన్ ఆలయాలను భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. భక్తుల రాకతో ఆలయాలు సందడిగా కనిపించాయి.

## పోస్టర్ విడుదల

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 12: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14న దళిత యువజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంబేద్కర్ సమతా ర్యాలీ వాల్ పోస్టర్‌ను ఐక్యవేదిక నాయకులు శనివారం విడుదల చేశారు. ర్యాలీకి నియోకవర్గ ప్రజలు సంపూర్ణ మద్దతును కోరారు. ఇక్కడ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు భూషిపాక సంతోశ్ మహరాజ్, కార్యదర్శి జూల రాజేశ్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు సదానందం, మహేందర్, రవి, రాములు, అంజయ్య, శంకర్, తదితరులు ఉన్నారు.

## సెలవు రోజుల్లో దరఖాస్తుల స్వీకరణ

సుల్తానాబాద్, ఏప్రిల్ 12 : రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను సెలవు రోజులల్లో సైతం స్వీకరించనున్నట్లు ఎంపీడీవో దివ్యాదర్శన్‌రావు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ఈనెల 14 వరకు ఉన్నప్పటికీ ప్రభుత్వ సెలవులు 12 నుంచి 14 వరకు ఉండడంతో చింతిచాల్సిన అవసరం లేదన్నారు. సెలవు రోజుల్లో సైతం రాజీవ్ వికాసానికి సంబంధించిన దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో అందించవచ్చని పేర్కొన్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో సంబంధిత ఉద్యోగి అందుబాటులో ఉంటారని వివరించారు.

## వంటశాల నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజలో పాల్గొన్న ఆలయ కమిటి సభ్యులు, దాత కుటుంబ సభ్యులు

సుల్తానాబాద్, ఏప్రిల్ 12 :అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో వంటశాల నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. భవన నిర్మాణానికి అయ్యే ఖర్చును మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్ బంధువు, నల్ల సరస్వతి– బాలయ్యల కుమారుడు సతీష్(ఈశ్వర్) మణి దంపతులు విరాళం అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దాత కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ శనిగరపు శంకరయ్య, ఆలయ నిర్మాణ దాత అల్లం భాగ్యలక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటీసీ అయిల రమేష్, బుచ్చిరెడ్డి, మాటేటి శ్రీనివాస్, నాగుల కుమారస్వామి, గరిగే శ్రీనివాస్, అరెపల్లి సత్యం, టీకే తిరుపతి, లెక్కల గంగాదర్, చేపూరి రవీందర్, ఎల్లె రాజు, టీకే రాజు, నల్ల శ్వేత మధు దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.